

# మురారి సుబ్బారావు

# మౌనగీతం

"చిన్నగా పడిన వాన
చినుకు
తమలపాకు పై నుండిజారి
నేలను ముద్దాడినట్లు
నీ లోంచి జాల్వారిన వలపు
తునక
నా ఎద పాషాణాన్ని
ప్రాకృతం చేస్తున్నది
నువ్వొస్తే చాలు తరంగం
ఒడ్డుకు చేరిన ఆనందం
వచ్చి వెళ్ళాక—
ఒరుగుకుంటూ, తెలిబుడగలు
తేలిపోతూ....
మనసుకు పిచ్చితనమంటే ఇదే."

తర్వాత ఏం రాయాలో తోచలేదు. మనసంతా నిశ్శబ్దం. హోరంతా ఒక్కసారి ఆగిపోయింది. ఒక్క క్షణం ఏదో భావం పెదవులమీద నిలచింది. కలం ముందుకు సాగటంలేదు. కాదు.... కాదు.... శ్యామ్ సాగనివ్వటంలేదు. శ్యామి.... శ్యామల.... కుసుమకోమల శ్యామల.

నాగురించి ఆరాటపడింది. నామీద తపన కనబడిందా చూపుల్లో. నాపై మమత దాగి వుందా కళ్ళలో. కానీ నేను.... వట్టి ఇడియట్‌ని. నిజమే రాస్కెల్‌ని కూడా! కాకుంటే ఒక ఆడ

పిల్ల "నేనంటే నీ కిష్టమేనా" అని అడిగితే దానికి సమాధానం ఇవ్వకపోగా తలదించుకోవ డమా? ఛీ-!

శ్యామీని కోరుకున్నాన్నేను. మంచి అంద గత్తె. క్లియర్‌ఫిగర్. ఆమెను కోరుకున్నది జస్ట్ ఫర్ ఫన్.... అంతే ఇది కొన్నాళ్ళక్రితం శ్యామీతో పరిచయం పెరుగుతున్నరోజుల్లో సంగతి. కానీ శ్యామీ ప్రపంచమైపోయిందిప్పుడు నాలో శ్యామీపై ప్రేమ కలుగుతోంది. మై లవ్ ఈజ్ శ్యామీ. ఇలాగని ఇప్పుడే అనిపిస్తోంది నాకు.

పై భావాలు కదలాడకముందు సంగతి.

శ్యామీతో పరిచయం ఆమెతోకలసి నాలుగు చోట్లనే తిరగడం చాలామందికి తెలుసు. నాన్నకూడా అడిగారొకసారి. దానికి ఒక్కటే సమాధానం ఇచ్చాను. 'నాకు ఫ్రెండ్' అంతే. నాన్న మరి మాట్లాడలేదు.

పరిచయం తీగసాకుతున్న కొద్దీ నేను శ్యామీ ఎన్నోసార్లు సముద్రాన్ని కవ్వించాం. సినిమా హాళ్ళని పలుకరించాం. పార్కుల్ని విష్ చేసాం. ఎక్కడికి వెళ్ళినా మాకు చిరునవ్వుల స్వాగతమే ఎదురైంది.

పరిచయం పెరుగుతున్నప్పుడు శ్యామీ ఒకసారి పెళ్ళి ప్రసక్తి తెచ్చింది. ఎక్కువగా పెళ్ళికి సంబంధించిన విషయాలే మాట్లాడేది కూడా. నేను గమనించినా పట్టించుకోలేదు. ఎందుకంటే .... నాకా ఉద్దేశ్యం లేదుకాబట్టి ఆమెతో మాట్లాడుతున్నంతసేపు ఏదో హాయి; చూస్తుంటే అదో పిచ్చి. సినిమా హాల్లోనూ అంతే అలవోకగా భుజంపై తల ఆన్చి శ్యామ ఏదో అంటుంటే ఆ స్థితి పులకింతగా అనిపించేదా క్షణంలో. కానీ పెళ్ళి విషయంగా ఆలోచించలేదు. కారణం 'ఐ వాంట్ హర్ జస్ట్ ఫర్ ఫన్'. అందుకే పెళ్ళి గురించి అడిగితే ఏ జవాబూ ఇవ్వకుండా మౌనం వహించాను.

పదిరోజుల క్రితం—

"నా ప్రశ్నకు జవాబివ్వలేదు" అంది శ్యామీ.

"ఏమిటది?" అన్నాను.

"గుర్తు లేదా! లేక అలా మాట్లాడాలనా?" అన్నది. అప్పుడే చూసాను ఆమె కళ్ళ చివర ఎర్రజీర.

"గుర్తుచేస్తే ఏం మళ్ళీ? తప్పా!" అన్నాను.

"తప్పని కాదు వేణూ! ఆడపిల్లని ఇబ్బంది పెట్టడం నీకు బాగా తెలుసు."

"సూటిగా చెప్పరాదూ."

"నేనంటే ఇష్టమేనా అని అడిగాను. నువ్వు మాట్లాడలేదు. నిన్ను ఎలా అర్థం చేసుకోమంటావు. నీకు తెలీదా! మౌనం మనస్సును చీల్చేస్తుంది" అంది శ్యామీ.

ఆ మాటకు తడబడ్డాను. సమాధానం కోసం తడుముకున్నాను. చివరికి అన్నాను ఏదో ఆలోచించి—

అందరూ విన్నారుగానీ—

"రంగీ.... నీళ్ళలేవైనా వెతికించి జైపుకు వెదతానని గోల చేశారా" కిడ్ మంచి ఇంటికి వచ్చి, కొత్త పనిమనిషిని అడిగింది నళిని.

"అందరూ బాగానే విన్నారు గానీ, ఆ నిక్కర్ వేసుకొని కళ్ళద్దాలు పెట్టుకొన్న ఆ పెద్దబ్బాయి మాత్రం నిద్రపోతోంది. పడుకొందాం రమ్మని ఒకటే గొడవ" అంది పనిమనిషి.

"కొంపదీసి పడుకొన్నావా? అయన నా భర్తనే తల్లీ!" అందో కనగా అంది.

హిరణ్మయీదేవి
హైదరాబాద్

"నువ్వంటే ఇష్టం. కానీ పెళ్ళి గురించిన ఆలోచన...." నసిగాను.

"అంటే నీఇష్టం పెళ్ళికి సంబంధించి కాదన్న మాట. సరదాగా తిరిగేందుకు ఒక ఆడపిల్లతో పరిచయం పెంచుకుని కాలం వెళ్ళబుచ్చడం కోసమేనా ఆ ఇష్టం? నీతో తిప్పుకునేందుకు మాత్రమేనా నన్ను కలిశావు గట్టిగా అన్నది శ్యామీ. అవుననే ధైర్యం లేకపోయింది. కాదనడానికి అది కాకపోతే కదా! ఏం మాట్లాడకపోయినా అపోహ కలుగుతుందిప్పుడు "అలాగని కాదుగానీ..."

శ్యామీ ఏమీ మాట్లాడలేదు. ఏ నిర్ణయాని కొచ్చిందో మరి. సర్రున లేచి వెళ్ళిపోయిందక్కణ్ణుంచి. ఆ సాయంత్రమే ఆఫీసునుండి ఫోన్ చేసింది నాకు. ఫోన్ ప్రకారం తర్వాత పార్కు కెళ్ళాను. అప్పుడంది.

"వేణూ రేపు నేను వూరెళ్ళుతున్నాను. నాన్నగారు రమ్మని రాశారు. పదిరోజులు శలవు పెట్టాను. నా మీద నీ అభిప్రాయం చెప్పు. నీ గురించి ఎంతకాలమైనా ఆగుతాను. నీ ఆలోచన చెప్పు" అంది.

అప్పుడు నేనన్నాను.

"శ్యామీ నాకు కొంత టైమివ్వు. నేనెటూ నిర్ణయించుకోలేక పోతున్నాను. పెళ్ళి విషయం ఆలోచించలేదింత వరకూ. నీ విషయంగా నాలో ఏ భావాలూ నిర్దిష్టంగా చెప్పాలంటే వ్యవధి కావాలి."

ఈ మాటలు శ్యామలమీద ఏ అభిప్రాయాన్ని కలిగించాయో తెలీదు. ఒక్కక్షణం తీక్షణంగా చూసింది.

"వేణూ! నువ్వు చాలా గొప్పవాడివి. వ్యక్తులపట్ల ఏ అభిప్రాయాలు నిర్ణయాలు లేకుండా పరిచయం పెంచుకునే నీలాంటివాళ్ళని చూడలేదింతవరకు. నీకు వ్యవధికావాలి తీసుకో. నీ నిర్ణయం ఎటువంటిదో ఆలోచిస్తాను. ఈలోగా పదిరోజుల్లో తిరిగివస్తాను. ఈలోగా నీ నిర్ణయం నాకు తెలియచేయి. ఇదిగో నా ఎడ్రస్ అంటూ ఎడ్రస్ వ్రాసిన కాగితాన్నిచ్చి వాళ్ళ నాన్నగారి ఊరెళ్ళిపోయింది శ్యామీ.

ఇవాల్టికి తొమ్మిదిరోజులైంది. మిగిలిందొక్కరోజు. ఈలోగా ఆమెకు ఉత్తరం వ్రాయాలి. మరి నా నిర్ణయం?

శ్యామలతో అనుకోనివిధంగా పరిచయం కలిగింది. రాన్రాను పెరిగింది. శ్యామలను నేను కోరుకున్నాను. ప్రేమించాలని, పెళ్ళాడాలని కాదు. జస్ట్.... అంతే! కానీ ధైర్యంచేసి ఆ విషయం అడగలేకపోయాను. చనువున్నా వంటిమీద చేయి వేయలేకపోయాను. తీరా అడిగితే ఏమంటుందోననే బెదురు. అందుకే పరిచయంతో తృప్తిపడ్డాను. కలుసుకోవడంలో ఆనందించాను. మేమిద్దరం తిరిగినచోటు చుట్టూ వుండే జనం మామధ్య ఏదో వున్నదనే చూపులు చూసినప్పుడు ఆమెను 'పొందగలనా?' అని కలవరించాను. నా మనసులోని భావం ఇదీ అని చెప్పలేకపోవడానికి కారణం నాలో వుండే పిరికితనం కావచ్చు. పరిచయం పెరిగేకొద్దీ శ్యామల దగ్గరవుతుందనీ నా 'ఆశ' తీరుతుందనీ అనుకున్నానుకానీ నేనిలా దొరికిపోతాననుకోలేదు. నా చూపుల్ని, చేష్టల్ని గ్రహించేసింది శ్యామల. ఏ ఆడపిల్లయినా అంతే. ఇవ్వాళే మొదటిసారిగా అర్థమైంది. ఆడపిల్ల చూపులు బెదురుతున్నట్లుంటాయిగానీ మగవాడి మనసు చేసే చేష్టల్ని చాలా త్వరగా పసిగట్టేస్తాయి. ఇప్పుడేంచేయాలి? నాలో కలిగింది ప్రేమ కాదనీ, కోరికనీ చెబితే.... ఆలోచిస్తే చెప్పడానికి సాధ్యం కావటంలేదిప్పుడు. నిజమే! తప్పంతా నాదే. మనిద్దరిమధ్య పరిచయం ప్రేమ పెళ్ళికోసం కాదని ముందుగా చెప్పేయాల్సింది. పెళ్ళి ప్రసక్తి తెచ్చింది ఇంకానయం తొందరపడ్డానుకాను. ఇప్పుడామెతో పరిచయం పెంచుకోవడమా, తుంచేయడమా? నేనంత పిచ్చిగా ప్రవర్తించాను ఛీ....

శ్యామల ఇంటికి వెళ్ళి తొమ్మిది రోజులైంది ఇన్ని రోజులూ సమస్య గురించి ఆలోచించడంతోటే సరిపోయింది. ఈ తొమ్మిది రోజులూ ఆమె పక్కన లేక, ఏకాంతంలో శ్యామీ ప్రపంచమైంది నాకు. మనసునిండా నిండిపోయింది. శ్యామీతో కలసి తిరిగిన రోజులే గుర్తుకు వస్తున్నాయి. మనసంతా కెరటంలా లేస్తోంది. ఆమె ఊహలతో, ఒక్కోసారి శ్యామీ జాలిగా చూస్తున్నట్లు, నవ్వుతున్నట్లు, కవ్విస్తున్నట్లు, ఒకటే ఇదిగా వుంది మనసులో. ఈ తొమ్మిది రోజుల్లో ఏమిటో స్పందన. దీన్నే మంటారు? ఎవరికి చెప్పుకోవాలి? నవ్వుతారందరూ. దీనికి కారణం ఆమెపై నీకు ప్రేమ కలగడం అంటారేమో...

ఏమిటి ప్రేమా ఆ మాట ఎలా వచ్చింది మనసులోంచి. నిజమా. దీన్ని ప్రేమంటారా? 'నీ వంటరి తనంలో, నీ ఏకాంతంలో ఒక మనసు నీకు స్పందన కలిగిస్తే అదే ప్రేమ?

ఆ భావనకి మనసు స్థిమిత పడినట్లయింది. కళ్ళముందు శ్యామీ మనోహరంగా కనిపించినట్టైంది, నా గుండెల్లోంచి, అల్లల్లాడే రెప్పల్లోంచి దాటి పోలేవని అంటున్నట్లుంది. ఇదంతా అదే....శ్యామీ....శ్యామలా....ఐ లవ్ యూ!

ఈ నిర్ణయం నా మనసుని ఆహ్లాద పరచింది. అప్పుడే గుర్తుకొచ్చింది, రేపు సాయంత్రమే శ్యామీ వచ్చేస్తుందని. ఆమె రాగానే నా మనసులోని మాట చెప్పెయ్యాలి. గబగబా వ్రాయసాగాను.

"చిన్నగా పడిన వాన చినుకు
తమల పాకు పైనుండి జారి
నేలను ముద్దాడినట్లు
నీ లోంచి జాల్వారిన వలపు తునక
..........................
..........................

ఇలా ఎంత వ్రాశానో నాకే తెలియదు, గుండెల్లో ఏదో మెరుపు నన్ను మైమరపిస్తోంది. రాసినదంతా చదివాను. 'రేపు దీన్ని శ్యామీ రాగానే ఇవ్వాలి.'

* * * *

ఇవాళే శ్యామల వచ్చేరోజు. సాయంత్రం ఒక గంట ముందుగా పర్మిషన్ పెట్టి ఆఫీసు నుంచి వెళ్ళాలనుకున్నాను. మధ్యాహ్నం పోస్టులో ఉత్తరం వచ్చింది నాకు, శ్యామలా దగ్గర్నుంచి....ఆతృతగా విప్పాను. చదివిన నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. మెదడంతా స్తబ్దమై పోయింది. మళ్ళీ చదివాను, మళ్ళీ మళ్ళీ అలా చదువుతునే ఉన్నాను ఆ ఉత్తరాన్ని.

వేణూ గార్కి,

మీ దగ్గరనుంచి ఉత్తరంకోసం ఈ తొమ్మిది రోజులు ఎంతగా నిరీక్షించానో మీ కర్థంకాదు. నా పిచ్చిగాని ఎదుటనిలబడి మాట్లాడుతున్నంత కాలమూ ఏ నిర్ణయానికీ రాలేదు మీరు. ఇప్పుడు నా విషయంలో ఏదో ఆలోచిస్తారనుకోవడం ప్చ్.... నా భ్రమ. మీవి స్పష్టమైన భావాలుకావు. సమస్య జటిలమయి కొంపలంటుకుపోతాయనుకున్నప్పుడు మాత్రమే మీరు తీరుబడిగా ఆలోచిస్తారు. మీరు ఉత్తరం వ్రాస్తారనుకోవడం నా పిచ్చి మీకు కావలసింది నా మనసు కాదు— "నేను."

అందుకే ఈ తొమ్మిదిరోజులూ బుర్ర బద్దలు కొట్టుకుని విసిగిపోయి విరక్తిచెంది ఒక్కక్షణం చెమ్మగిల్లిన కళ్ళతో వ్రాస్తున్నాను. నామీద ఏ అభిప్రాయానికీ రాకండి. మీ మనసు పాడై పోతుంది. జీవితం గురించి స్పష్టమైన ఆలోచన లేని వ్యక్తి నాకొద్దు. మీ అంతరంగం నాకు తెలుసు. నన్ను పొందాలనుకున్నారు. నాతో పెళ్ళి మీ కిష్టంలేదని గ్రహించలేని మూర్ఖురాల్నికాదు. అందుకే మీకు పదిరోజుల గడువు పెట్టి ఇక్కడికొచ్చాను. ఈ పదిరోజులూ నాగురించే ఆలోచిస్తారు. పూర్తిగా మీపై నా ప్రభావం వుంటుంది. అప్పుడు తెలుస్తుంది శరీరానికీ మనసుకీగల తేడా. మీతో నేనే కదలాకుతున్నానని మీరు నన్నే ప్రేమిస్తున్నానే నిర్ణయానికివస్తాను. నన్ను ప్రేమిస్తున్నా నంటారు. ఇకపై నా గురించి కలలు కంటారు. నన్ను మరచిపోవడం సాధ్యం కాదు. ఇదిగో ఇక్కడే మీకు ఎదురు దెబ్బ తీశాను.

నా శరీరాన్ని తప్ప నాతో జీవితం పంచుకోవడం ఇష్టంలేని మీరు సుఖంగా ఉండకూడదు. మీరు నా మీద ప్రేమతో ఉన్నప్పుడు నేను మరొక్కరికి దక్కితే అది మీ మనసుకు పెద్ద దెబ్బ, అంత త్వరగా నన్ను మరచిపోవడం సాధ్యం కాదు. నా మీద ఇష్టాన్ని పెంచుకునే సరికి నేను వేరొకరి ఇంటిదాన్నవుతే మీకు ఇది ఒక షాక్ ట్రీట్‌మెంటే. అందుకే ఇక్కడికొచ్చేశాను. ఇప్పుడు చెప్పండి మీరు నన్ను ప్రేమిస్తున్నారు కదూ!

కానీ మీకో వార్త. నాకు నిన్ననే పెళ్ళయిపోయింది. అసలు పెళ్ళి చేసుకుందుకే సెలవు మీద ఇక్కడికొచ్చాను. ఈ లోపల చిన్న కిక్ ఎందుకంటే "ఎ మేన్ హేజ్ ఛాయిస్ టు బిగిన్ లవ్, బట్ నాట్ టు ఎండ్ ఇట్" అందుకే ఇలా చేశాను.

ఇక్కడే మరో మాట.

చిలిపి వయసు సరదాలకు కాస్తంత చలించినా కోల్పోలేదు నాలో దాగిన వేపి'

—శ్యామల

---

## పరీక్ష ముందురోజు గాభరాపడవద్దు

*

**స్కెచ్**

తెల్లవారు ఝామునే లేచి మెయిన్ రోడ్ మీద పడిగాపులు మొదలు పెట్టాను- న్యూస్ పేపర్ కోసం.

దాదాపు ఆరు నెలలుగా పడిన శ్రమకి ఫలితం తెలిపే రోజు, భవిష్యత్తు చూపించే దినం అది.

ఎంట్రన్స్ ఫలితాలు తెలిసే రోజు....

నెంబర్ కనబడగానే కిళ్ళీ కొట్టువాడి దగ్గర చిల్లరైనా తీసుకోకుండా యింటికి మారథాన్ రన్నర్‌లా పరిగెత్తుకు వచ్చాను.

ఆ తరువాత....

అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ- యివి కాలేజీలో చేరగానే పరీక్ష యివ్వవలసిన సబ్జెక్ట్‌లు.

"అనాటమీ"

అక్షరాలు రాస్తుంటే ఆ సంఘటన తలుచుకుని యిప్పటికీ గగుర్పాటు-

అదేం రూలో అర్థం కాదు- అనాటమీలో ఎప్పుడూ 50% దాటి రిజల్ట్స్ యిచ్చేవారు కాదు.

ఐతే చిత్రంగా అనాటమీ పరీక్ష చాలా బాగా రాశాను.

మర్నాడు ఫిజియాలజీ.

అప్పట్లో మాకు పరీక్షలు క్రమం తప్పకుండా వుండేవి. ఆల్‌టర్‌నేట్ డే సిస్టమ్ లేదు.

మర్నాడు ఫిజియాలజీ.

నాకు యిష్టమైన సబ్జెక్ట్. నేను బాగా ప్రిపేర్ అయిందదే.

కానీ అనాటమి పరీక్ష రాసి వచ్చిన బడలికతో శుభ్రంగా నిద్రపోయేను.

లేచేసరికి రాత్రి తొమ్మిది దాటింది. గడియారం చూసి ఉలిక్కి పడ్డాను. పోర్షన్ అంతా రివైజ్ చేయాలి.

అదిరే గుండెలతో పుస్తకాలు ముందువేసుకున్నాను. పన్నెండు రెండు-

తెల్లారి పోయింది.

హడావిడిగా పరీక్షకి బయల్దేరుతుంటే భళ్ళున వాంతి అయింది.

నీరసం-

ఏదో లోకంలో విహరిస్తూన్న అనుభూతి.

కళ్ళు మంటలు.

నోరంతా పసరు వాసన.

కడుపులో వికారం.

"ఐపోయింది."

చదివినదేది గుర్తు రావడం లేదు. పరీక్షకి వెళ్ళదల్చుకోలేదు నేను.

ఆర్నెల్లు అధోగతే అనుకున్నాను. అదేమాట పైకిఅన్నాను.

యింటిల్లిపాదీ వచ్చి ధైర్యం చెప్పారు.

వుహూ....

నేను కదల్లేదు.

తరువాత మా యింటి పక్కనే వున్న ప్రొఫెసర్ స్వయంగా వచ్చి ధైర్యం చెబితే-

అప్పుడువెళ్ళి పరీక్ష "బ్రహ్మాండంగా రాశాను. అవుటాఫ్ సిలబస్.

అంటే 2వ పేపర్‌లో రావలసిన ప్రశ్నలు వచ్చినా నేను పట్టించుకోలేదు.

ఆ దెబ్బతో నేను నేర్చుకున్న పాఠాలు రెండు—

—పరీక్ష ముందురోజు గాభరా పడకుండా రెస్ట్ తీసుకోవడం.

-నైట్ అవుట్స్ మానేయటం.

మరోవిషయం....

"అనాటమీ .... అనాటమీ" అంటూ తెగ భయపడరు సీనియర్స్.

రెగ్యులర్‌గా చదువుకుంటూ పోతే....యిక చెప్పేదేముంది....

ఒకమెమో రెండుసార్లు అంటుకునే స్థితి తప్పుతుంధి.

చండీఘర్‌లో పి.జి. ఎంట్రన్స్ ప్రిలిమినరీలో మార్కులు కూడా తగ్గవు.

అర్థమైంది కదూ....

—డాక్టర్ మూర్తి